క్లుప్తంగా

మహనీయులను గౌరవించని కాంగ్రెస్



నివాళి అర్పిస్తున్న పుట్ట మధు

మంథని: మహనీయుల పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయని పార్టీ కాంగ్రెస్సేనని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు విమర్శించారు. పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి బుధవారం పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు ఏగోళపు శంకర్‌గౌడ్, తరగం శంకర్‌లాల్, ఆరెపల్లి కుమార్, మాచిడి రాజుగౌడ్, పుప్పాల తిరుపతి, వేల్పుల గట్టయ్య, గొబ్బూరి వంశీ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేసే ఆరెపల్లి చంద్రయ్య అనారోగ్యానికి గురై మరణించాడు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, కార్యాలయ అధికారులు, సిబ్బందితో కలిసి బుధవారం చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది తరఫున రూ.20వేలు కుటుంబీకులకు అందించారు. రెవెన్యూ ఆఫీసర్ మనోహర్, వార్డు ఆఫీసర్లు శ్రీనివాస్, కుమార్ ఉన్నారు.

పాఠశాలకు వాటర్ ప్యూరిఫైడ్ అందజేత



ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు పూర్వ విద్యార్థి బుద్దినేని సత్యనారాయణరావు రూ.21వేల విలువ గల ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ అందజేశారు. సత్యనారాయణరావును హెచ్‌ఎం, ఉపాధ్యాయులు సన్మానించారు.

నానో యూరియాతో అధిక దిగుబడి

సుల్తానాబాద్‌రూరల్: యూరియా బస్తాల స్థానంలో ఐసీఏఆర్, ఐఎఫ్‌సీవో అభివృద్ధి చేసిన నానో యూరియా వాడకం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఏఈవో రవితేజ పేర్కొన్నారు. మండలంలోని చిన్నకల్వలలో బుధవారం రైతులకు నానో యూరియాపై అవగాహన కల్పించారు. ఒక బస్తా యూరియాకు సమానంగా 500 మి.లీ నానో బాటిల్ సమానమని తెలిపారు.

బాలల హక్కులపై అవగాహన

పాలకుర్తి: మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం బాలల హక్కులు, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలల పరిరక్షణ అధికారి కనకరాజు పాల్గొని మాట్లాడారు. బాలలకు సంబంధించిన సమస్యలపై చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. ఎస్‌వో స్వరూప, ఐసీపీఎస్ సోషల్ వర్కర్ శ్రీనివాస్, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ సంతోష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న ఎంఈవో

జూలపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాలలో బుధవారం మండల విద్యాధికారి సరస్వతి క్రీడాదుస్తులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.అరుణకుమారి, రమేశ్ దంపతులు విరాళంగా ఇచ్చిన రూ.10వేలతో కొనుగోలు చేసిన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కాంప్లెక్సు హెచ్‌ఎం లక్ష్మన్, అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాది రమేశ్, తిరుమత ఉన్నారు.

మందుబాబులు జాగ్రత్త



ప్లకార్డులు చూపిస్తున్న మందుబాబులు

గోదావరిఖనిటౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే అంతే. 6 నెలలు జైలు శిక్ష లేదా రూ.10వేల వరకు జరిమానాతో పాటుగా కమ్యూనిటీ సర్వీస్‌లో భాగంగా హాస్పిటల్ లేదా స్కూల్‌లో సర్వీస్ చేయాలి. లేదా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఫైన్ అమౌంట్, జైలు శిక్ష గురించి తెలుపుతూ ప్లకార్డులు పట్టుకొని రోజంతా నిలబడడం లాంటి శిక్షలు విధిస్తూ బుధవారం గోదావరిఖని ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఎన్.వెంకట్ సచిన్‌రెడ్డి తీర్పు ఇచ్చారు.

అవయవదానం.. అవగాహన చిత్రాలు

- జీజీహెచ్‌లో మార్చురీ గోడలపై అవయవదానం సందేశాలు



గోడలపై అవగాహన చిత్రాలు

కోల్‌సిటీ: మార్చురీ కేంద్రం అంటేనే.. భయంతో దూరంగా ఉంటారు ఆస్పత్రికి వచ్చే వారు. కానీ గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లోని మార్చురీ కేంద్రం మాత్రం.. మరణానంతరం అవయవదానం చేసేలా ఆలోచింపజేస్తోంది. మార్చురీ గోడలపై నేత్ర, అవయవ, శరీర, రక్తదానాలను ప్రోత్సాహించే సందేశాలతో గీసిన చిత్రాలు ఆలోచింపజేస్తున్నాయి. 'వైద్య కళాశాలకు శరీర దానం చేద్దాం.. వైద్య విద్య అధ్యయనానికి చేయూతనిద్దాం' 'రక్తదానం చేయండి.. దాతలు అవ్వండి' 'బ్రెయిన్ డెడ్ అయినప్పుడు అవయదానానికి అంగీకరించి ఎనిమిది మందికి పునర్జన్మ ప్రసాదించండి' 'నేత్రదానం చేద్దాం.. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదిద్దాం' అనే సందేశాలతో బొమ్మలు గీయించారు. రామగుండం నగరపాలక సంస్థలో 100రోజుల ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా జీజీహెచ్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ దయాల్‌సింగ్, ఆర్‌ఎంవో దండె రాజు సహకారంతో కమిషనర్ జె.అరుణశ్రీ మార్చురీ గోడలపై గీయించిన అవగాహన సందేశాలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.



మంథనిరూరల్: మండలంలోని గుంజపడుగు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే రహదారి ప్రమాదకరంగా మారింది. నిత్యం విద్యార్థులు, చిన్నపిల్లలు నడిచి వెళ్లే దారి బురదమయం కావడంతో జారిపడిపోతున్నారు. ప్రధాన రహదారి నుంచి ఏటవాలుగా ఉండటంతో వర్షాలకు బురదమయమై నడవలేని పరిస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి



మాట్లాడుతున్న గుజ్జుల రామకృష్ణారెడ్డి

ఓదెల: రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించేలా కార్యకర్తలు పనిచేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని పొత్కపల్లిలో బుధవారం మండలస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాక్ చేస్తూ రైతులను కష్టాల పాలు చేస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నుంచి నాయకులు పెద్ద ఎత్తున బీజేపీలో చేరారు. బీజేపీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు మీస అర్జున్‌రావు, నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, ప్రచారి కొమ్ము తిరుపతియాదవ్, నాయకులు ఎర్రవెల్లి అనిల్‌రావు, మాజీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

కాలం చెల్లిన నానో ద్రావణం బాటిళ్ల సరఫరా



గడువుకాలం పూర్తయిన నానో ద్రావణం బాటిల్స్

రామగుండం: రాష్ట్ర ప్రభుత్వం యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా (లిక్విడ్) వినియోగాన్ని పెంచేందుకు వివిధ రకాలుగా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. డిమాండ్‌కు సరిపడా యూరియా ఉత్పత్తి లేకపోవడంతో పాటు రెండు బస్తాల యూరియా వినియోగానికి ఒక నానోబాటిల్ వినియోగం సమానం కావడంతో పాటు ఆర్థిక భారం తగ్గుతుందని అధికారులు పేర్కొంటున్నారు. రెండు బస్తాల యూరియాకు రూ.560, ఒక నానో బాటిల్ ఖరీదు రూ.150 మాత్రమే. రామగుండం పట్టణంలోని మేడిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రెండు బస్తాల యూరియాకు ఒక బాటిల్ నానో యూరియా (లిక్విడ్ బాటిల్స్) విక్రయం తప్పనిసరిగా నిర్ణయించి రైతులకు విక్రయిస్తున్నారు. రెండు రోజుల నుంచి యూరియా బస్తాలతో పాటు నానో లిక్విడ్ యూరియా బాటిల్స్ విక్రయిస్తున్నారు. కాగా నానో బాటిల్స్ 2022 ఫిబ్రవరిలో ఉత్పత్తి కాగా అప్పటి నుంచి ఏడాదిలోగా వినియోగించాలని బాటిల్‌పై ముద్రించి ఉంది. అప్పటి స్టాకును ఇప్పుడు రైతులకు విక్రయించడంతో లింగాపూర్‌కు చెందిన పలువురు రైతులు 'సాక్షి' దృష్టికి తీసుకువచ్చారు. రైతులు నానో లిక్విడ్ బాటిల్స్ పరిశీలించడంతో కాలం చెల్లిన స్టాకును విక్రయించినట్లు నిర్ధారణ జరిగింది. ఇప్పటికే పలువురు రైతులు వినియోగించినట్లు తెలిపారు. ఈ విషయమై సంఘం కార్యదర్శి వైద్య రమేశ్‌ను 'సాక్షి' వివరణ కోరగా మార్క్‌ఫెడ్, కరీంనగర్ నుంచి 10–15 నానో లిక్విడ్ బాటిల్స్ ఓల్డ్ స్టాకు వచ్చిందని, తాము గమనించకుండా అలాగే రెండు బస్తాల యూరియాతో ఒక నానోబాటిల్ విక్రయించినట్లు పేర్కొన్నారు. కొంతమంది రైతులు గమనించి గడువు కాలం పూర్తయిందని తెలపగా నూతన స్టాకు తీసుకెళ్లాలని సూచించడంతో వచ్చి తీసుకెళ్లారు. పాత స్టాకును తిరిగి మార్క్‌ఫెడ్‌కు రిటర్న్ చేస్తామని, ఇందులో తమ తప్పిదం లేదన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

సాక్షి ఎఫెక్ట్..



ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్

జ్యోతినగర్: ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ట్రాఫిక్ పోలీసులు సిద్ధంగా ఉన్నారని గోదావరిఖని ట్రాఫిక్ ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాంతంలో సర్వీసు రోడ్డు లేని కారణంతో ఇటీవల రాంగ్ సైడ్ డ్రైవింగ్ పేరుతో చలాన్లు విధించిన క్రమంలో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై సాక్షి దినపత్రికలో 'సారూ.. సర్వీసు రోడ్డు ఏమైంది' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ మేరకు ఏసీపీ స్పందించారు. ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో బస్‌షెల్టర్ వద్ద బస్సు నిలిపేలా చేపట్టడంతో చాలా వరకు రోడ్డు ప్రమాదాలు తగ్గాయన్నారు. సర్వీసు రోడ్డు లేకపోవడంతో వాహనదారులు మెయిన్‌రోడ్డుపై వచ్చే వారికి అడ్డుగా రాకూడదని, బోర్డులు సైతం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వాహనదారులు రోడ్డుభద్రత నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చేపడుతున్న చర్యల్లో భాగంగా చలాన్లు వేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డుకు తాత్కాలిక మరమ్మతు



మరమ్మతు చేస్తున్న బల్దియా సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

కోల్‌సిటీ: గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ సమీపంలోని సేక్రెడ్‌హార్ట్ హైస్కూల్ ఎదుట ప్రమాదరకంగా మారిన రోడ్డు పరిస్థితిపై 8న 'రోడ్డుపై గొయ్యి.. జరభద్రం' అనే శీర్షికన 'సాక్షి' కథనం ప్రచురించింది. స్పందించిన మున్సిపల్ కమిషనర్ అరుణ్‌శ్రీ ఆదేశాల మేరకు బుధవారం బల్దియా పారిశుధ్య సిబ్బంది గొయ్యిపై మట్టిపోయి తాత్కాలికంగా మరమ్మతు చేపట్టారు.

12న వృత్తి విద్య కోర్సులకు పరీక్షలు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో వృత్తివిద్య కోర్సుల్లో శిక్షణ పొందిన అభ్యర్థులకు 12న యైటింక్లయిన్ కాలనీ సెక్టార్–3 సింగరేణి పాఠశాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆర్జీ–2 ఏరియా డీజీఎం పర్సనల్ అధికార ప్రతినిధి అరవింద్‌రావ్ పేర్కొన్నారు. 2024–25లో ఆర్జీ–2 పరిధి యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలకు వృత్తివిద్య కోర్సులైన టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ ట్రైనింగ్ కోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలకు ఖాదీ గ్రామోద్యోగ మహావిద్యాలయ, హైదరాబాద్ ఆధ్వర్యంలో 12న ఉదయం 10గంటలకు కాలనీ సెక్టార్–3 సింగరేణి పాఠశాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు తప్పకుండా పరీక్షలకు హాజరు కావాలన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి మాత్రమే శిక్షణ ధృవీకరణ పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు

కమాన్‌పూర్: ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించడాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపారు. పార్టీ నాయకులు కొయ్యడ సతీశ్, మచ్చగిరి రాము, జంగపెల్లి అజయ్, పంతకాని విశ్వతేజ, మల్లారపు అరుణ్‌కుమార్, మట్ట శంకర్, మల్లేశ్, కొమ్ము శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• రాజీవ్ రహదారిపై వాహనాల మళ్లింపు

గోదావరిఖని: నగరంలోని రాజీవ్ రహదారిపై గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు వాహనాల మళ్లింపు ఉంటుందని గోదావరిఖని ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. బీగెస్ట్‌హౌస్ వద్ద ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో రోడ్డు విస్తరణకు అడ్డంగా ఉన్న హైటెన్షన్ వైర్ల మార్పు కోసం వాహనాల మళ్లింపు తప్పనిసరి అయ్యిందన్నారు. మంచిర్యాల వైపు వెళ్లే వాహనాలను మంథని రూట్ బస్సులు వెళ్లే మార్గం ద్వారా చౌరస్తా, ఫైవింక్లయిన్, జీడీకే–2 గని నుంచి వెళ్లాలన్నారు. అలాగే మంచిర్యాల నుంచి వచ్చే వాహనాలు మిలీనియం క్వార్టర్స్, ఫైవింక్లయిన్, ప్రధాన చౌరస్తా, మున్సిపల్ చౌరస్తా మీదుగా వెళ్లాలని సూచించారు. టూవీలర్, ఫోర్‌వీలర్ వాసులు బస్టాండ్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, శివాలయం, గంగానగర్ మీదుగా వెళ్లాలన్నారు. వాహనదారులు ఈ సూచనలు పాటించి సహరించాలని కోరారు.

• ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

గోదావరిఖనిటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్, ఐసీటీసీ ఆధ్వర్యంలో బుధవారం హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ శంకర్, కళాశాల ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాంబశివరావు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

• న్యాయవాదుల విధుల బహిష్కరణ

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. మేడ్చల్, ఖమ్మం, ఆదిలాబాద్‌లో బార్ అసోసియేషన్ సభ్యులపై జరిగిన దాడులను నిరసిస్తూ విధులు బహిష్కరించినట్లు పెద్దపల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్ తెలిపారు. అజయ్ క్రాంతిసింగ్, అశోక్, సత్యనారాయణ, మొగిలి, రమేశ్, శ్రీనివాస్, సంతోష్, రాచూరి శ్రీకాంత్, మల్లేశం, అంజనేయులు, రమేశ్ అనిల్ ఉన్నారు.

• గోదావరిఖనిలో..

గోదావరిఖనిటౌన్: ఇటీవల మేడ్చల్, ఖమ్మం, ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు సురేశ్‌బాబు, ఎండీ జహీర్ అలీ, మనోజ్‌పై జరిగిన దాడులను నిరసిస్తూ బుధవారం గోదావరిఖని కోర్టుల న్యాయవాదులు విధులు బహిష్కరించారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు సతీశ్, సిరిగ సంజయ్‌కుమార్, దేశెట్టి అంజయ్య, గోపాల్‌రెడ్డి, ముచ్చకుర్తి కుమార్, ఎండీ ఉమర్ పాల్గొన్నారు.

• ధ్యానంతోనే మానసిక ప్రశాంతత

రామగుండం: ఏకాగ్రత, మానసిక ప్రశాంతత, భావోద్వేగం, శారీరక ప్రయోజనాలు, ఆధ్యాత్మిక ప్రయోజనాలు ధ్యాన సాధనతోనే సాధ్యమవుతుందని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చింతల మోహన్ అన్నారు. పట్టణంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం మూడురోజుల శిక్షణ శిబిరం ముగింపు సదస్సులో ఆయన మాట్లాడారు. ధ్యాన సాధన చేసే విధానాలపై అవగాహన కల్పించారు. ప్రోగ్రాం ఇన్‌స్ట్రక్టర్స్ పాషా, శ్రీనివాస్, మహర్షి, సామ్రాట్, ప్రోగ్రాం ఇన్‌చార్జి మురళిమోహన్ పాల్గొన్నారు.

• మార్పు అంటే ప్రజలను మోసం చేయడమేనా?

కమాన్‌పూర్: అధికారంలోకి వస్తే మార్పు తీసుకువస్తాం అని అబద్ధాల మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడమేనా మార్పు అంటే అని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ ప్రశ్నించారు. మండలంలోని జూలపల్లిలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ప్రజల చేతిలో ఓటమి తప్పదని భయపడి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం ఎద్దేవా చేశారు. నాయకులు పోలుదాసరి సాయికుమార్, మేకల సంపత్‌యాదవ్, బొమ్మగాని అనిల్, గుర్రం లక్ష్మిమల్లు, కొండ వెంకటేశ్ పాల్గొన్నారు.

• ఓటర్ల తుది జాబితా ప్రదర్శన

సుల్తానాబాద్‌రూరల్: స్థానిక సాధారణ ఎన్నికలకు అధికార యంత్రాంగం ఓటర్ల జాబితా రెడీ చేసింది. సుల్తానాబాద్ మండలంలోని 27 గ్రామపంచాయతీలు కలిపి 13 ఎంపీటీసీ స్థానాలుండగా తుది ఓటరు జాబితాను బుధవారం అధికారులు వెల్లడించడంతో పాటు 74 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. మండలంలో 27 గ్రామపంచాయతీలుండగా మొత్తం ఓటర్లు 39,200 కాగా అందులో మహిళలు 19,973 కాగా, పురుషులు 19,227 మంది ఉన్నారు. 13 ఎంపీటీసీ స్థానాలకు గాను 74 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. తుది ఎన్నికల ఓటర్ల జాబితాను మండల పరిషత్ కార్యాలయంతో పాటు ఆయా పంచాయతీల్లో ప్రదర్శించారు.

• కమాన్‌పూర్ ఎంపీడీవో కార్యాలయంలో..

కమాన్‌పూర్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గంగుల లలిత తుది ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో కోరారు.

• అంగన్‌వాడీ భవనానికి స్థలం కేటాయింపు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 22వ డివిజన్ ఎల్కలపల్లిగేట్‌లో రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఎల్కలపల్లిగేట్‌కు చెందిన బొట్ల స్వామి గుంట స్థలం విరాళంగా ఇచ్చారు. కాగా బుధవారం ఏఈ స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కాంగ్రెస్ 14వ డివిజన్ అధ్యక్షుడు బూర్ల శ్రీనివాస్, ప్రభాకర్ రాజేశం, సతీశ్, రాజయ్య పాల్గొన్నారు.

మారుపేర్ల సమస్య బాధ్యత గుర్తింపు యూనియన్‌దే

గోదావరిఖని: మారుపేర్ల పెండింగ్ ఉద్యోగాలు ఇప్పించాల్సిన బాధ్యత గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీపైనే ఉందని బాధితులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కార్మిక కుటుంబాల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్య విన్నవించడానికి యూనియన్ కార్యాలయం వద్దకు వెళ్తే పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో మారుపేర్ల బాధితుల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి కాలయాపన చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు లక్క శ్రావణ్‌గౌడ్, జక్కు శ్రావణ్, పార్థపల్లి హరీశ్, వంగ సంతోష్, సందీప్, ఓంప్రకాశ్, డిష్ బాబు, పుట్ట సత్యం, సంతోష్, వంశీ, ధనాడ రాజు, మోతుక్కూరి రవికుమార్ పాల్గొన్నారు.

కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలి



మాట్లాడుతున్న భూపాల్

రామగిరి: కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంతింటి పథకం అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ డిమాండ్ చేశారు. ఏపీఏ డివిజన్‌లో బుధవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సొంతింటి కల నెరవేర్చాలని ఈ నెల 11, 12తేదీల్లో బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. లాభాల వాటా 35శాతం చెల్లించాలని, ప్రతీ కార్మికుడికి 250గజాల స్థలం, రూ.25లక్షల వడ్డీ లేని రుణం చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బ్రాంచ్ కార్యదర్శి శ్రీదొమ్మటి కొమురయ్య, నాయకులు ఎద్దు కుమార్, రమణరెడ్డి, వేణుగోపాల్, దేవర రవికుమార్, సదానందం, వెంకటేశ్ పాల్గొన్నారు.



పెద్దపల్లిరూరల్: రజక సంఘం నాయకులు



ధర్మారం: పూలమాల వేస్తున్న నాయకులు



సుల్తానాబాద్‌లో



కమాన్‌పూర్‌లో నివాళి

చాకలి ఐలమ్మ వర్ధంతి

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్/గోదావరిఖనిటౌన్/కమాన్‌పూర్/జూలపల్లి/ధర్మారం/రామగిరి: తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లావ్యాప్తంగా ఉన్న ఆమె విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు.

ట్రినిటిలో ఇక నుంచి కొత్త ఆవిష్కరణలు



ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌తో ట్రినిటి అటానమస్ కాలేజీ ఎంఓయు ఒప్పందం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ట్రినిటి ఇంజినీరింగ్ అటానమస్ కాలేజీలో ఇక నుంచి కొత్త ఆవిష్కరణలు ప్రోత్సహించేలా హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (ఐపీఈ)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కాలేజీ అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేశన్ తెలిపారు. రామ్మోహన్, ప్రభాకర్ ఉన్నారు.

నల్ల జెండాలతో నిరసన

యైటింక్లయిన్‌కాలనీ: ఇజ్రాయిల్ ఆర్థికమంత్రి బెజాలేల్ స్మోట్రిక్ భారత పర్యటనను వ్యతిరేకిస్తూ బుధవారం ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన తెలిపారు. సీపీఐ జిల్లా నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీలో సత్తా




సాత్విక్‌ను అభినందిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

సుల్తానాబాద్‌రూరల్: కరీంనగర్‌లోని శ్రీచైతన్య డిఫెన్స్ అకాడమీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న మండంలోని గర్రెపల్లికి చెందిన సాత్విక్ రాష్ట్రస్థాయి ఆర్చరీలో సత్తాచాటాడు. కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం తన చాంబర్‌లో అభినందించారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు, రాష్ట్రానికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.

రైతులకు సరిపడా యూరియా వస్తోంది

జూలపల్లి: మండలంలోని రైతులకు పంపిణీ చేసేందుకు సరిపడా యూరియా వస్తోందని మండల వ్యవసాయాధికారి ప్రత్యూష తెలిపారు. బుధవారం ఒక్కరోజే 80 టన్నుల యూరియా మూడు గ్రామాల్లోని రైతులకు అందజేసినట్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ సొసైటీ గోదాం ద్వారా 446 బస్తాలు, వడ్కాపూర్ రైతులకు 333 బస్తాలు, డీసీఎంఎస్ ద్వారా తేలుకుంటలో 222 బస్తాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

'అక్రమ అరెస్టులకు భయపడేది లేదు'



మాట్లాడుతున్న శివ

సుల్తానాబాద్: విద్యార్థుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపేందుకు గురుకుల బాట పట్టిన విద్యార్థి సంఘం నాయకులపై అక్రమ కేసులు, అరెస్టులతో భయపడేది లేదని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజుల శివకుమార్, చుక్క శ్రీనివాస్, నాయిని అన్వేష్, ఐత సాయి అన్నారు. మండల కేంద్రంలోని కోర్టుకు హాజరైన సందర్భంగా బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గురుకుల విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలపై ప్రశ్నించినందుకు ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. అక్రమ కేసులు పెట్టి తమను ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తామని పేర్కొన్నారు.